# బంధాలు

సృష్టిలో ఎవరికి ఎవరు తోడు
జనన మరణాలు ఎవరికి ఎరుక
మధ్యలో వచ్చే భవ బంధాలు
వచ్చే దారిలోనే పయన మవుతాయి
మమత, మనసు,
మననీ లోకానికి తెచ్చే జననీ జనకులు మిథ్య.
సతి సుతులు భ్రమ
భ్రమలో పుట్టి భ్రమలో కలిసే మనలో
ఈ అనుబంధాలు ఒక కల
స్వప్నం చెదిరితే మనసు గాయపడుతుంది
జగతిలో ఏదైనా సృష్టించవచ్చు
మనసు అనే దర్పణం పగిలితే అతకదు
నిన్న నీ వారు అనే వారు, నేడు నీ వారు కాదు
నాది అన్నదంత ఒక నాటికి జ్ఞాపకమే
నిజంతో జీవించడం ఎంతో కష్టం
అబద్దాన్ని నిజం చేయడం అంతే కష్టం
కష్ట సుఖాల నడుమ
సంసారం సాగరమే
సరిగమల కాపురంలో బంధుత్వం
బంధాలు అనేవి అపశృతులు
విని ఓర్చే గుణం ఉంటే నీ ప్రయాణం సాగుతుంది
ఓరిమి నశిస్తే జీవులు మట్టిలో కలవక మానరు
వీటి భావం గుర్తెరిగి మంచి తనంతో కొనసాగు
బంధుత్వం, అనుబంధాలు అన్ని మనకై మనం
నిర్మించుకున్న పర్ణశాలలు.
హోరు గాలి వానకు పూరి గుడిసె కూలినట్లు మన ఆశల సౌధాలు
పుడమిపై రాలనున్నాయి
బంధమనే ఆశ విడనాడి
కర్తవ్యం అనే ధ్యేయంతో నడువు నీవు.



ఏ. రామమూర్తి రాజు